కేసీఆర్ రాక కోసం నెల్లుట్ల బైపాస్ వద్ద వేచిచూస్తున్న నాయకులు


నిడిగొండలో కేసీఆర్ వాహనాన్ని చూస్తున్న కార్యకర్తలు

జఫర్‌గఢ్ నుంచి హనుమకొండకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

జన నేతకు నీరాజనం..

- గులాబీ దళపతి కేసీఆర్‌కు ఘన స్వాగతం
- పెంబర్తి, నెల్లుట్ల, రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్‌కు వేలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- అభిమాన నేత బస్సుపై పూలు చల్లిన కార్యకర్తలు

జనగామ రూరల్ /లింగాలఘనపురం /రఘునాథపల్లి/ స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 28 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయం త్రం ఎర్రవల్లి నుంచి ప్రత్యేక వాహనంలో భువనగిరి, ఆలేరు నుంచి పెంబర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మీదుగా వరంగల్ నగరానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ముఖద్వారం పెంబర్తి వద్ద వందలాదిగా పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. 'జై తెలంగాణ.. జై కేసీఆర్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి..' అని నినాదాలు చేశారు. కేసీఆర్ వాహనంపై పూలు చల్లి నీరాజనం పలికారు. పెంబర్తి వద్ద జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, ఎంపీపీ మేకల కళింగరాజు నేతృత్వంలో కార్యకర్తలు స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా లింగాలఘనపురం మండలానికి చెందిన పార్టీ శ్రేణులు నెల్లుట్ల క్రాస్‌రోడ్డు వద్దకు తరలివచ్చారు. వీరిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, దిశ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, మాజీ మండల అధ్యక్షుడు దుంబాల భాస్కర్‌రెడ్డి, ఏదునూరి వీరన్న, నాయకులు రాపోలు శ్రీనివాస్, వెంకట్, మదార్, గాదెపాక విష్ణు, గట్టగల్ల శ్రీహరి ఉన్నారు. రఘునాథపల్లి వద్ద ఉద్యమ నేత కేసీఆర్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. రఘునాథపల్లి మండల క్లస్టర్ ఇన్‌చార్జిలు వారాల రమేశ్ యాదవ్, ముష్పట్ల విజయ్ ఆధ్వర్యంలో సుమారు 1500 మంది కార్యకర్తలు కేసీఆర్ రోడ్‌షోకు తరలివెళ్లారు. వీరిలో ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.


లింగాలఘనపురం నుంచి హనుమకొండలో కేసీఆర్ రోడ్ షోకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కేసీఆర్ రోడ్ షోకు తరలిన పార్టీ శ్రేణులు

జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమకొండలో ఆదివారం రాత్రి రోడ్ షో నిర్వహించిన సందర్భంగా మండలం నుంచి వివిధ గ్రామాల నుంచి పార్టీ కార్యర్తలు పెద్ద సంఖ్యలో వాహనాలు, బైకులపై తరలివెళ్లారు. వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ వారు గ్రామాల్లో ప్రచారం చేశారు. హనుమకొండకు తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాటికాయల వరుణ్‌కుమార్ ఉన్నారు.

చిల్పూరు నుంచి..

చిల్పూరు: హనుమకొండలో నిర్వహించిన బీఆర్ఎస్ అధినేత రోడ్‌షోకు మండలంలోని చిన్నపెండ్యాల, చిల్పూరు, నష్కల్, కొండాపూర్, మల్కాపూర్, లింగంపల్లి, శ్రీపతిపల్లి, పల్లగుట్ట, ఫతేపూర్, గార్లగడ్డ తండా, క్రిష్ణాజిగూడెం, దేశాయితండ, రాజవరం నుంచి సుమారు 1500 మంది కార్యకర్తలు తరలి వెళ్లారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి మాట్లాడుతూ బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకుల ఎండీ యాకూబ్‌పాషా, గాలి ప్రవీణ్, తీగల సాంబరాజు, మాచర్ల స్వామి, ఆరూరి స్వామి, రచ్చ రవీందర్, బాపురెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, లోడెం రజితా రవీందర్, నాయకులు రంగు రవి, ఏడ్ల రాజేశ్, ఏడ్ల మహిపాల్, విష్ణు, కొండ తిరుపతి, మంతెన రాజు పాల్గొన్నారు.

వరంగల్-హైదరాబాద్ హైవేపై పెంబర్తి వద్ద కేసీఆర్ కాన్వాయి

రాజవరం నుంచి కేసీఆర్ రోడ్‌షోకు వెళ్తున్న పార్టీ శ్రేణులు

గోవర్ధనగిరి నుంచి బయల్దేరిన..

సాగరం నుంచి వెళ్తూ..

కొండాపూర్ నుంచి బయల్దేరుతూ..

పాలకుర్తిలో ఓటరు స్లిప్పుల పంపిణీ

పాలకుర్తి, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో బీఎల్‌వో సరితతోపాటు ఎన్నికల సిబ్బంది ఆదివారం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అందజేశారు. వచ్చే నెల 13న ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్‌వో సరిత

పేదింటి పెళ్లికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న శివకుమార్‌గౌడ్

బచ్చన్నపేట, ఏప్రిల్ 28 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కల్వకుంట్ల పోశయ్య, జ్యోతి కుమార్తె వివాహం ఆదివారం జరిగింది. వీరిది పేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత కోడూరి శివకుమార్‌గౌడ్ వధూవరులను ఆశీర్వదించి రూ.5వేలు ఆర్థికసాయం చేశారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం తనవంతు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎలికట్టె శ్రీనివాస్, భిక్షపతి, నరేశ్, స్వామి, రాములు పాల్గొన్నారు.

రేపు 'అలుపెరుగని పోరాటం' ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 28 : జిల్లా కేంద్రంలోని విజయ హాస్పిటల్ రెండో అంతస్తులో మంగళవారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో 'అలుపెరుగని పోరాటం' (నాటి ఎమర్జెన్సీ నుంచి నేటిదాకా) పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. పుస్తకావిష్కరణకు ముఖ్య అతిథులుగా రాజకీయ విశ్లేషకుడు ఎండీ అబ్బాస్, రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, కళాకారుడు సాంబరాజు యాదగిరి హాజరవుతారని నిర్వాహకులు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండం ప్రవేశం

దేవరుప్పుల, ఏప్రిల్ 28: మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణం ఆదివారం శివనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా అర్చకులు, భక్తులు అగ్నిగుండం దాటారు. ఉదయం 6 గంటలకు అగ్ని గుండంలో నిప్పులు పేర్చిన అనంతరం ఓం నమఃశివాయ అంటూ పద్మశాలీలు శివపార్వతులతో కూడిన పల్లకీని ఊరేగించారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వసంతోత్సవం నిర్వహించారు. వేడుకల్లో ప్రధాన రుత్విక్కులు శానకొండ శివకిరణ్‌శర్మ, కొండప్రోలు శ్రీకాంత్ శర్మ, శశాంక్ శర్మ, విజయ్‌బాబు, ప్రశాంత్ శర్మ, ఉప్పల రమేశ్‌శర్మ, శివాలయ అర్చకుడు పెద్దాపురం వెంకటేశ్వరశర్మ, మోటకొడూరు శ్రీనివాస్‌శర్మ, జాతర నిర్వాహణ కమిటీ నుంచి భూత్కూరు రామ్మోహన్‌రెడ్డి, బెలిదె నర్సయ్య, మునగాల ఉమాప్రకాశ్, కారుపోతుల సందీప్, కాసారపు సోమిరెడ్డి, మర్రి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

అగ్నిగుండం దాటుతున్న భక్తులు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 28 : మండలంలోని తాటికొండకు చెందిన బాణాల లక్ష్మి, బాణాల అగాధం, చల్లా భిక్షపతి, పండుగ గట్టయ్య, దాసరి చంద్రయ్య ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలను వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. చల్లా భిక్షపతి, దాసరి చంద్రయ్య కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఎడమ కట్టమల్లు, గుండె యాదగిరి, మారపాక శ్రీను, బొంకూరి యాదగిరి, మారపాక బాబు, కోరుకొప్పుల మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత వెంకట్‌కు కన్నీటి వీడ్కోలు

కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

వెంకట్ సతీమణి మేడ కల్యాణిని ఓదార్చుతున్న ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఏప్రిల్ 28: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడంతో పాటు బీఆర్ఎస్‌లో క్రియాశీల నేతగా ఉన్న మేడ వెంకట్ మృతికి పలువురు సంతాపం తెలిపారు. నీర్మాలకు చెందిన వెంకట్ శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. ఈ నేపథ్యంలో ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి కన్నీటిపర్యంతమయ్యారు. వెంకట్ మృతి పార్టీకి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను జడ్పీటీసీ పల్లా భాగ్యవీరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు గొడుగు సుజాత మల్లికార్జున్, నాయకులు దుబ్బాక కవిత, గుగులోత్ ఆశాజ్యోతిభగవాన్, తోటకూరి కిష్టయ్య, లావుడ్యా ఉపేందర్, బానోత్ యాకూ, పానుగంటి గిరి, మహ్మద్‌జాకీర్, కోఆప్షన్ సభ్యుడు మజర్‌పాషా పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్,ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, కొల్లూరు సోమయ్య, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, కోతి ప్రవీణ్, స్థానిక సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు విద్యాసాగర్, నవీన్, రాంచందర్, మైసయ్య, ఇంటి మల్లారెడ్డి, కుతాటి నర్సింహులు, ఎడమ నర్సిరెడ్డి, కాడబోయిన యాదగిరి, వంగ అర్జున్ పాల్గొన్నారు.

శివునిపల్లికి చేరిన గౌతంకుమార్ మృతదేహం

- అమెరికా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం
- దుఃఖసాగరంలో కుటుంబ సభ్యులు

గౌతంకుమార్ (ఫైల్)

మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 28 : వారం రోజుల క్రితం అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని శివునిపల్లికి చెందిన గౌతం కుమార్(20) మృతి చెందిన నేపథ్యంలో పార్థివదేహం ఆదివారం స్వగ్రామానికి చేరింది. మృత దేహాన్ని చూసిన తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు కన్నీటిపర్యంతమయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. శివునిపల్లికి చెందిన పార్శి కమల్‌కుమార్ గుప్తా, పద్మ దంపతుల పెద్ద కుమారుడు పార్శి గౌతం కుమార్ అమెరికాలోని అరిజోనా రాష్ట్రం అరిజోనా యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 21న జరిగిన రోడ్డు ప్రమాధంలో పార్శి గౌతం కుమార్ మృతి చెందాడు. ఘటన జరిగిన వారం రోజుల అనంతరం మృతదేహాన్ని శివునిపల్లికి చేర్చారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, మృతుడి బంధువులు, స్నేహితులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి పార్శి కమల్ కుమార్ దంపతులను పరామర్శించారు. గౌతంకుమార్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. ఇదిలా ఉండగా గౌతం కుమార్ మృతి సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య అంత్యక్రియల్లో పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పట్టభద్రుడై వస్తాడనుకున్న..

పోటీ ప్రపంచంలో పిల్లలను బాగా చదివించాలనే ఉద్దేశంతో గౌతం కుమార్‌ను అమెరికాకు పంపించాం. చదువులో ముందుండే నా కొడుకు మరణంలోనూ మందుంటాడని ఊహించుకోలె. చదువు పూర్తి చేసుకుని వస్తాడనకుంటే ప్రాణాలు పోగొట్టుకున్నాడు. కుమారుడి మరణ వార్త విన్న వారం రోజులకు మృతదేహాన్ని కళ్లార చూసే భాగ్యం లేకుండా పోయిందని రోదించారు.

– పార్శి కమల్‌కుమార్ గుప్తా, మృతుడి తండ్రి

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

రాఘవేందర్‌రావు (ఫైల్)

లింగాలఘనపురం, ఏప్రిల్ 28 : రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన ఘటన మండలంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. మండల కేంద్రానికి చెందిన గంగధారి రాఘవేందర్‌రావు(32) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. వారసత్వంగా వచ్చిన భూమి విషయంలో రెండు రోజుల క్రితం తన మిత్రుడు చిత్తూరు జిల్లాకు చెందిన ధ్రువతో కలిసి సొంతూరుకు వచ్చాడు. ఆదివారం రాఘవేందర్‌రావు తన మిత్రుడు ధ్రువతో కలిసి జనగామ నుంచి బైక్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో అదుపు తప్పి పడిపోయారు. ఈ ఘటనలో రాఘవేందర్‌రావు తలకు తీవ్ర గాయాలవగా, ధ్రువకు స్వల్ప గాయాలయ్యాయి. రాఘవేందర్‌రావును జనగామలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించగా సోదరి వద్ద ఉంటున్నాడు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది.

మానవత్వం చాటుకున్న రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మానవత్వం చాటుకున్నారు. లింగాలఘనపురంలో జరిగిన ఓ వివాహానికి వెళ్లి నెల్లుట్ల వైపు వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాఘవేందర్ రావును గమనించి తన వాహనాన్ని నిలిపాడు. బాధితులను చికిత్స కోసం అంబులెన్సులో జనగామలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కట్కూరులో కనులపండువగా దుర్గామాత ఉత్సవాలు

పూజలు చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

బచ్చన్నపేట, ఏప్రిల్ 28: మండలంలోని కట్కూరులో దుర్గామాత ఉత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. దుర్గమ్మ తల్లీ.. ప్రజలందరినీ చల్లంగ చూడు.. అని వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని దుర్గామాత ఆలయాల్లో ఉత్సవాలు జరుపడం అనవాయితీగా వస్తున్నదన్నారు. ఏడాదికోసారి జరిగే ఈ పండుగను రెండు రోజులు గ్రామస్తులంతా జరుపుకోవడం సంతోషకరమన్నారు. మాజీ సర్పంచ్ ముశినీ సునీతా రాజుగౌడ్, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీ కృష్ణం రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల నాయకులు మల్లారెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, బొమ్మెన ఆంజనేయులుగౌడ్, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, ఓయూ జేఏసీ చైర్మన్ శాడకొండ కరుణాకర్‌రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ బల్ల రవీంద్రనాథ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిమ్ముల కరుణాకర్‌రెడ్డి, సుశీలా వినయ్, తార శ్రీధర్, కర్ణాల వేణుగోపాల్, తిరుపతిగౌడ్, కోనేటి స్వామి, గడిపె ప్రభాకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్, వేముల వెంకట్‌గౌడ్, నీల శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, ఫిరోజ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో కే రాము

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 28 : మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ గురుకుల జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన కామన్ ఎంట్రెన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా సమన్వయ అధికారి ఎం అనిత తెలిపారు. జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో ఇంటర్‌లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షకు 562 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వీరిలో 502 మంది హాజరయ్యారు. డిగ్రీలో ప్రవేశానికి 277 మంది విద్యార్థులకుగాను 218 మంది హాజరైనట్లు అనిత పేర్కొన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 839 మంది విద్యార్థులకుగాను 720 మంది (85 శాతం) హాజరైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి కే రాము, తహసీల్దార్ వెంకన్న పరిశీలించారు.

పోలీస్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఆర్డీవో

చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేస్తున్న ఆర్డీవో డీఎస్ వెంకన్న

జఫర్‌గఢ్, ఏప్రిల్ 28 : మండల కేంద్రం శివారులోని నల్లబండ వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్‌ను స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న అధికారులతో మాట్లాడారు. వాహనాల రాకపోకల నమోదు రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న చెక్‌పోస్ట్ వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం సూరారం, హిమ్మత్‌నగర్ శివారు గువ్వల గూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ స్లిప్‌ల పంపిణీని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న ఎంపీపీ గోవర్ధన్

బొడ్రాయి వేడుకలకు రూ.50 వేలు విరాళం

నర్మెట, ఏప్రిల్ 28: మండలంలోని హన్మంతాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపన తృతీయ వార్షికోత్సవాలకుగాను గ్రామానికి చెందిన ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ రూ.50,001 విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవర్ధన్ మాట్లాడుతూ గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వచ్చే నెల 4, 5వ తేదీల్లో వేడుకుల నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ అంజయ్య, చల్లా అంజయ్య, కాల్వ అశోక్, దూసరి సిద్ధరాజయ్య, పండుగ రమేశ్, గుడికందుల నరహరి, కొర్ర పాపన్న, పండుగ యాదగిరి, కొర్ర చందర్, లొంక కృష్ణమూర్తి, మాచర్ల అంజయ్య, రవి, కుమార్, వెంకటయ్య, యాదగిరి, రాజు, సుధాకర్, హరిబాబు, శాంతిబాబు, నరేశ్, హరికృష్ణ, నాగరాజు, శ్రీకాంత్, క్రాంతికుమార్, మధు, కిరణ్, శివ, శ్రీకాంత్, మహేశ్, నవీన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 28 : మండలంలోని తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాలుగు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకుని అపూర్వసమ్మేళనం నిర్వహించారు. 1984 –1985 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం లక్ష్మణాచార్యులు అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి గుర్తులను పూర్వ విద్యార్థులు నెమరువేసుకున్నారు. నాడు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ హైటెక్ యుగంలోనూ పూర్వ విద్యార్థులు కలుసుకోవడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ సిద్దుల సుదర్శన్, పూర్వ విద్యార్థులు ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణాచారి, బేతి శ్రీనివాస్ రెడ్డి, మల్లేశంగౌడ్, ఆనందం, కుమార్, రమేశ్, సత్యనారాయణ, బాషెట్టి రమేశ్ శైలజ, రజిత, వనజ, శోభారాణి, సత్యనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST DOCUMENT
★I, KUMMARI SANDEEP KUMAR, S/o. K.SAMPATH, H.No. 1-1-1191, Siddhartha Nagar, Babu Camp, Kazipet Mdl., Hanumakonda Dist., My Original Link Document No. 5363/2012 has been lost while Shifting from Fathima Nagar to Venkatadri Nagar, If found please cont. 9000075833.
NTW-00

WANTED
★Wanted boys for car & bike wash for a reputed company. Contact Cell No. 7901691665.
NTW-00

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565